క్లుప్తంగా

రక్తదానం



రక్తదానం చేస్తున్న ఎస్‌ఎంఎస్ ఉద్యోగి

వేముల : మండలంలోని యురేనియం ప్రాజెక్టులో ఎస్‌ఎంఎస్ కంపెనీ దివంగత చైర్మెన్ అభయ్ సంజేటి జయంతి సందర్భంగా సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఎస్‌ఎంఎస్ కంపెనీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఖలీల్ సొదాగర్, ప్రాజెక్ట్ హెడ్ డికె చౌదరి, డా.వైఎస్సార్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ విగ్నేష్, పథాలజీ హెచ్‌ఓడీ వరలక్ష్మి, రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డా.రేవతి, స్నేహితఅమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 100 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ఉద్యోగులు, సిబ్బందిని ప్రశంసా పత్రాలు అందజేశారు. డా.వైఎస్సార్ మెడికల్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ డా.రమణయ్య, డా.కేశవ, డా.షరీఫ్, డా.మేఘన, డా.శంకర్‌రెడ్డి, డా.మహేష్, ఎస్‌ఎంఎస్ అసిస్టెంట్ మేనేజర్ పవన్‌కుమార్‌రెడ్డి, కోఆర్డినేటర్ సురేష్‌కుమార్‌రెడ్డి, రక్తనిధి సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల బరిలో 27 మంది అభ్యర్థులు

పులివెందుల : పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ వేసిన అభ్యర్థులలో చివరికి పోటీలో 27 మంది అభ్యర్థులు నిలిచారు. 33మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా అందులో స్క్రూట్నీలో ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తప్పుగా ఉన్నాయని ఆర్‌ఓ తిరస్కరించిన విషయం తెలిసిందే. అయితే సోమవారం ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను విత్‌డ్రా చేసుకున్నారు. మారెడ్డి జయభరత్‌రెడ్డి, మారెడ్డి రామిరెడ్డి, సూరే మధుసూధన్‌లు సోమవారం తమ నామినేషన్లను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో పులివెందుల అసెంబ్లీ బరిలో 27 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

లింగాల.. కళకళ

- తాగునీరు, సాగు నీరు ప్రాజెక్టులకు పెద్దపీట • నిధుల వెల్లువ • చెరువుల్లో నీటి గలగల

లింగాల మండలానికి నిధుల వరద పారింది. ముఖ్యంగా తాగు..సాగు నీటి ప్రాజెక్టులకు ఈ ప్రభుత్వం పెద్ద పీట వేసింది. ఎన్నడూ లేనంతగా ఎత్తిపోతల పథకాలకు.. రిజర్వాయర్ల నిర్మాణాలకు ఈ ఐదేళ్లలోనే అంకురార్పణ జరిగింది. ఫలితంగా చెరువుల్లో.. కాలువల్లో నీటి గలగలలు వినిపిస్తున్నాయి. పల్లెలన్నీ జలకళతో ఉట్టి పడుతున్నాయి.

లింగాల: లింగాల అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. ముఖ్యంగా ఈ ఐదేళ్లలో మండలంలో సాగు, తాగు నీటి రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగింది. ఇక సంక్షేమ పథకాలు పారదర్శకతతో అర్హులందరికీ అందగా.. పాడా నిధులతో నిర్మించిన ఆలయాలతో ఆధ్యాత్మిక సువాసనలు వెదజల్లాయి.

సాగునీటి ప్రాజెక్టులకు రూ.1113కోట్లు

భారీ ఎత్తిపోతల పథకం ద్వారా పులివెందుల నియోజకవర్గంలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఎర్రబల్లి చెరువు, గిడ్డంగివారిపల్లె రిజర్వాయర్‌కు సాగునీరు అందించేందుకు రూ.1113 కోట్ల నిధులు మంజూరయ్యాయి. 48 కిలో మీటర్ల భారీ పైపులైను నిర్మాణం చేస్తున్నారు. ఈ పైపులైను నిర్మాణం కోసం 160ఎకరాల భూ సేకరణ చేశారు. గిడ్డంగివారిపల్లె రిజర్వాయర్ నిర్మాణానికి 300 ఎకరాల భూసేకరణ చేశారు. ఇప్పటికే పార్నపల్లె రిజర్వాయర్ సమీపం నుంచి భారీ పైపులైను నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.

సీబీఆర్‌లో భూసేకరణకు రూ.247కోట్లు

గత పాలకుల హయాంలో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో కనీసం 2టీఎంసీల నీరు నిల్వ చేసుకునే వీలు లేకుండా పోయింది.చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం తర్వాత సీబీఆర్‌లోని మునక గ్రామాలకు కాంపెన్‌జేషన్ చెల్లించకపోవడంతో ఈ దుస్థితి తలెత్తింది. ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి చిన్న కోట్ల పెద్దకోట్ల, మర్రిమాకులపల్లి, కొడవండ్లపల్లి, తదితర గ్రామాల్లోని రైతులకు రూ.247కోట్లు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద భూసేకరణ నిధులను అందించారు. దీంతో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 10 టీఎంసీల నీటిని మూడేళ్ల నుంచి నిల్వ ఉంచుతున్నారు. దీంతో లింగాల కుడికాలువ, పులివెందుల బ్రాంచ్ కెనాల్‌లు కళకళలాడుతున్నాయి. ఆయా కాలువల కింద ఉన్న ఎత్తిపోతల పథకాల ద్వారా నియోజకవర్గంలోని చెరువులు, కుంటలకు నీరు అందిస్తున్నారు. దీంతో నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీరు, సాగునీటికి ఇబ్బంది లేకుండా పోయింది.

13 ఎత్తిపోతల పథకాలకు రూ.25కోట్లు

పులివెందుల నియోజకవర్గంలో లింగాల కుడికాలువ నుంచి 13 ఎత్తిపోతల పథకాల నిర్మాణ పనులకు రూ.25కోట్ల పాడా నిధులు మంజూరయ్యాయి. ఈ నిధుల ద్వారా లింగాల-1, లింగాల-2, ఎగువపల్లె, దిగువపల్లె, మురారిచింతల, కోమన్నూతల, కొట్టాల, మబ్బుచింతలపల్లె, భూమయ్యగారిపల్లె, నాయినీపల్లె, తదితర గ్రామాల్లోని 13 ఎత్తిపోతల పథకాల నిర్మాణ పనులు నిర్వహించారు. దీంతో ఆయా గ్రామాల్లోని చెరువులకు నీరు నింపడం వల్ల తాగు, సాగు నీటికి ఇబ్బందులు లేకుండా రైతులు సుభిక్షంగా ఉన్నారు.



పాడా నిధుల ద్వారా లింగాల కుడికాలువపై నిర్మించిన ఎత్తిపోతల పథకం



పార్నపల్లెలోని సీబీఆర్ వద్ద జరుగుతున్న వాటర్ గ్రిడ్ నిర్మాణ పనుల వ్యూ

శరవేగంగా వాటర్‌గ్రిడ్ పనులు

లింగాల మండలం పార్నపల్లె చిత్రావతి రిజర్వాయర్ వద్ద రూ.480 కోట్లతో వాటర్‌గ్రిడ్ పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయి. నియోజవర్గంలోని 7 మండలాల్లోని అన్ని గ్రామాలకు క్లోరైడ్ రహిత మంచినీరు అందించేందుకు సీబీఆర్‌లో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో ఇంటేక్‌వెల్, అక్కడే పార్నపల్లె సమీపంలో తాగు నీటి శుద్ధి కర్మాగారాలను నిర్మిస్తున్నారు. అదే విధంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకు పైపులైను నిర్మాణ పనులు, ప్రతి ఇంటికి కుళాయి పనులు నిర్వహిస్తున్నారు.

ఆలయాల అభివృద్ధి

లింగాల మండలంలో రూ.2.64కోట్లతో పలు గ్రామాల్లో ఆలయాలను అభివృద్ధి చేశారు. ఎండోమెంట్ నిధుల ద్వారా ఆలయాల అభివృద్ధి నిర్వహించారు. లింగాలలో రూ.1.50కోట్లతో శివాలయం, రూ.47.50లక్షలతో రామాలయం, అంబకపల్లెలో రూ.25లక్షల వ్యయంతో గంగమ్మ దేవాలయం, దొండ్లవాగులో రూ.4.70లక్షలతో గంగమ్మ దేవాలయాలను పునరుద్ధరించారు.



లింగాలలో పాడా నిధులతో నిర్మించిన రామాలయం




ఇంటేక్వెల్ పంపుహౌస్

పాలన ప్రజల వద్దకే..

లింగాల మండల వ్యాప్తంగా 9 సచివాలయాలు, 8 రైతు భరోసా కేంద్రాలు, 7 హెల్త్ క్లీనిక్‌లు, 2 డిజిటల్ లైబ్రరీలు, 2 వైఎస్సార్ పాలవెల్లువ కేంద్రాలను నిర్మించారు. ఆయా కేంద్రాల ద్వారా ప్రజలకు ఎన్నో సేవలు అందుతున్నాయి. ఒక్కొక్క సచివాలయ నిర్మాణానికి రూ.40లక్షలు, ఒక్కో రైతు భరోసా కేంద్రానికి రూ.21.80 లక్షలు, ఒక్కో హెల్త్ క్లీనిక్‌కు రూ.17.05లక్షలు, డిజిటల్ లైబ్రరీ నిర్మాణానికి రూ.15.40లక్షలు, ఒక్కో పాలవెల్లువ కేంద్ర నిర్మాణానికి రూ.16లక్షల నిధులను కేటాయించారు. ఆయా సచివాలయాలలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో వలంటీర్ల ద్వారా ప్రజలకు ప్రభుత్వం నుంచి వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నారు.









ప్రజల కలలు జగన్‌తోనే సాకారం



పులివెందుల టౌన్: ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు



పులివెందుల రూరల్: ఓట్లు అభ్యర్థిస్తున్న మండల ఇన్‌చార్జ్ చవ్వా దుష్యంత్‌రెడ్డి



వేముల: ఎన్నికల ప్రచారంలో శిల్పారెడ్డి

పులివెందుల రూరల్ : ప్రజల కలలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాకారమవుతాయని పులివెందుల మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ చవ్వా దుష్యంత్‌రెడ్డి, యువనాయకుడు కౌశిక్‌రెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల మండల పరిధిలోని నల్లగొండువారిపల్లె గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలన్నారు. మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంగముని, శివ, సోము, హరి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు ఈశ్వరయ్య, ఎర్రబల్లి జగన్, ప్రతాప్‌రెడ్డి, బలరామిరెడ్డి, అజ్జుగుట్ట భాస్కర్‌రెడ్డి, రామ మల్లేశ్వర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు విశ్వనాథరెడ్డి, పాపయ్య యాదవ్, వేణుగోపాల్‌యాదవ్, గంగాధరరెడ్డి, ఎన్‌ఆర్‌ఐ సుబ్బారెడ్డి, ఉమేష్, పుష్పనాథరెడ్డి, రజాక్, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ రామమల్లేశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, కొత్తపల్లి గంగిరెడ్డి, పాల్గొన్నారు.

చక్రాయపేట: ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ముఖ్యమంత్రి జగనన్నను, ఎంపీగా అవినాష్ రెడ్డిని గెలిపించాలని మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు. సోమవారం తనయుడు వైఎస్ రాహుల్ రెడ్డితో కలసి మండలంలోని చిలేకాంపల్లె పెద్దూరు, నారపు రెడ్డి గారి పల్లెల్లో ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి,ఎంపీపీ బాలకృష్ణ, ఎంపీటీసీ వర్ధనాకిరణ్‌కుమార్‌రెడ్డి,మాజీ ఎంపీపీ రుక్మాంగదరెడ్డి,సర్పంచ్ బాగాదమ్మ ఉత్తయ్య,నేతలు యోగీశ్వరరెడ్డి, ఆదిరెడ్డి, అమరనాథరెడ్డి,వెంకట సుబ్బారెడ్డి,మధు,బాబురెడ్డి,మాజీ ఎంపీటీసీ నాగరాజు రాజారెడ్డి పాల్గొన్నారు.

బోనాలలో ఇంటింటి ప్రచారం

లింగాల మండలం బోనాలో వైఎస్ అభిషేక్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు ఎంపీటీసీ కళ్యాణి, సర్పంచు రాము, రజక కార్పొరేషన్ డైరెక్టర్ జ్యోతి, సుదర్శన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, శివస్వరూప్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వెంగముని, బాబు, మాజీ సర్పంచ్ అనూరాధ, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, చిన్నకుడాల సింగిల్ విండో అధ్యక్షులు రామాంజులరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

పులివెందుల టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజల కోసం గడపగడపకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేశారని, ఇప్పుడూ అదే తరహాలో ప్రతి ఒక్కరికి మేలు చేయాలని మేనిఫెస్టో విడుదల చేశారని మున్సిపల్ ఇన్‌ఛార్జ్ వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్, వైస్ ఛైర్మెన్ హఫీజ్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హల్ గంగాధరరెడ్డి, 30వ వార్డు కౌన్సిలర్ షాహీదాలతో కలిసి చెన్నారెడ్డి కాలనీలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌ఛార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్లు చంద్రమోహన్, కోడిరమణ, రంగనాయకులు, రంగనాథ, అంకాలమ్మ ఆలయ ఛైర్మెన్‌లు సుధాకర్‌రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్, నూర్‌బాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్, వైఎస్సార్‌సీపీ నాయకులు హరినాథ్, మురళీ, రవి, ప్రశాంత్, సిద్ధయ్య, సంపత్, మధు, వల్లి, రామకృష్ణా రెడ్డి, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగపు కార్యదర్శి రాజేశ్వరి, నిరంజన్‌రెడ్డి, అరుణ, హరి, కొండయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం...

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రజల మేలు కోరేది వైఎస్ జగన్ ప్రభుత్వమేనని,వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కదలిరావాలని మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ పేర్కొన్నారు. సోమవారం 22వ వార్డులో ప్రచారం చేశారు.కౌన్సిలర్లు లక్ష్మీభార్గవి, గుల్జార్, శ్యామలా, లక్ష్మీప్రసన్న, రాజేశ్వరి, షాహీదా, దేవి, వైఎస్సార్‌సీపీ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి హిమాంబి, మాజీ కౌన్సిలర్ అరుణ, జిల్లా మహిళా విభాగపు కార్యదర్శి రాజేశ్వరి, వీరారెడ్డి, సోము, సుబ్బయ్య, రమేష్ పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

వేముల: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని ప్రముఖ వైద్యులు ఈసీ.దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండ్రెడ్డిపల్లి, నారేపల్లి గ్రామాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ నాగెళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డిలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని, ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ మానస, సర్పంచ్ మణికంఠారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, కొర్రా లక్ష్మిరెడ్డి, కొర్రా నారాయణరెడ్డి, మల్లికార్జునరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజారెడ్డి, వెంకటశివారెడ్డి, శేఖర్‌రెడ్డి, రామగంగిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం

తొండూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేద్దామని తొండూరు మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ వైఎస్ మధురెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కోరవానిపల్లె గ్రామంలో వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షులు రవీంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కోరవానిపల్లె గ్రామానికి చెందిన కొప్పల రామయ్య, కొప్పల రామశేఖర్, మారెన్న, మారాజులు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వీరికి వైఎస్ మధురెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా పెద్దమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కోరవానిపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు నాగమునెయ్య, వెంకటరమణ, సోమశేఖర్, శివయ్య, రామకృష్ణ, నాగేశ్వర, ఓబులేశు, గంగాధర, గోవర్ధన్, రాష్ట్ర డైరెక్టర్లు రవీంద్రారెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల పరిశీలకులు రామమునిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రజనీకాంత్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరామిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాఘవరెడ్డి, రమణారెడ్డి, బాలనరసింహారెడ్డి, బంగారు మునెయ్య, లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

వేముల : వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని దుష్యంత్‌రెడ్డి సతీమణి శిల్పారెడ్డి, సునీల్‌రెడ్డి సతీమణి కృష్ణతేజ, జగదీశ్వర్‌రెడ్డి సతీమణి పద్మ, మండల ఇన్చార్జ్ కుమార్తె మానస ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని కొండ్రెడ్డిపల్లి, నారేపల్లె గ్రామాల్లో సచివాలయ కన్వీనర్ రవీంద్రారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ మానస, ఆయా గ్రామాల్లోని మహిళలు పాల్గొన్నారు.



చక్రాయపేట: ప్రచారం చేస్తున్న వైఎస్ కొండారెడ్డి,వైఎస్ రాహుల్ రెడ్డి



పులివెందుల రూరల్: ఓట్లు అభ్యర్థిస్తున్న కౌశిక్



వేముల: ఎన్నికల ప్రచారంలో ఈసీ దినేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్, తదితరులు



తొండూరు: ప్రచారానికి ముందు పెద్దమ్మ ఆలయం వద్ద పూజల్లో మధురెడ్డి



పులివెందుల టౌన్: ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ ప్రమీలమ్మ

మోసాల బాబును నమ్మొద్దు



బాబు మోసపూరిత హామీలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి

లింగాల : మోసాల చంద్రబాబును నమ్మవద్దు, అబద్దాల మేనిఫెస్టో మనకొద్దు అని వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా లింగాల మండలంలోని బోనాల గ్రామంలో మండల ఇన్‌ఛార్జ్ వైఎస్ అభిషేక్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు చెప్పిన 6 పథకాలు నెరవేర్చేవికాదన్నారు. ప్రతి ఒక్కరు గమనించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు.

మానవత ఆధ్వర్యంలో అంత్యక్రియలు

వేంపల్లె: మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఓ మహిళకు దహన సంస్కారం నిర్వహించారు. సోమవారం ఆ సేవా సంస్థ ప్రతినిధులు అధ్యాపకులు రామమునిరెడ్డి, పుల్లగూర గోవర్ధన్, సంఘమిత్ర సిరాజుద్దీన్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మధు, చలపతి, సాయినాథ్, భాగ్యలక్ష్మి, మానవత అధ్యక్షులు చల్లా బాలాజీ ముందుకు వచ్చి ఈ కార్యక్రమం చేపట్టారు. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న లక్ష్మి ఆదివారం మృతి చెందింది. ఈ విషయాన్ని భవిత దివ్యాంగుల కేంద్రం ఐఈఆర్టీ యశోద మానవత దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మానవత అధ్యక్షులు చల్లా బాలాజీ సహాయ సహకారాలు అందించారు.

కేంద్ర బలగాల కవాతు

కడప అర్బన్: కడప నగరంలోని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి సోమవారం సాయంత్రం సీఐ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రకాష్‌నగర్, ఓం శాంతినగర్, పక్కీరుపల్లి, ఎన్జీఓ కాలనీ రహదారుల గుండా ఈ కవాతు కొనసాగింది.

వైఎస్సార్ సీపీలోకి వలసలు



వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి, వీరదినేష్‌రెడ్డి, తదితరులు

సింహాద్రిపురం : మార్కెట్‌యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన టీడీపీ నాయకులు వెన్నపూస కిషోర్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, కిరణ్‌రెడ్డిలకు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, గండ్లూరి వీరదినేష్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శివప్రసాద్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, శివకిషోర్‌రెడ్డి, ముల్లా మహమ్మద్, సురేష్, మధుసూధన్‌రెడ్డి, బషీర్, మనిరెడ్డి, సయ్యద్ హాజీవలి పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

అంతకుముందు వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి, ఆయన సోదరుడు గండ్లూరి వీరదినేష్‌రెడ్డి సోమవారం మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మెన్ రామ్మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి సింహాద్రిపురంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కిషోర్‌రెడ్డి, అరవిందనాథరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీ జాఫర్, సర్పంచ్ రామ్మోహన్, మండల కో ఆప్షన్ మెంబర్ నజీర్, రాజగోపాల్‌రెడ్డి, మహమ్మద్ బషీర్, ఖాదర్‌వలి, షబ్బీర్, సురేష్, విద్యార్థి విభాగపు జిల్లా కార్యదర్శి సోముల చంద్రహాస్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, నీలవర్ధన్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రఘుడు, నైజాం సుబ్బారెడ్డి, హజీవ్ అలీ, ప్రతాప్‌రెడ్డి, బిలాల్, శ్రీనాథ్‌రెడ్డి, ప్రసాద్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం నుంచి వైఎస్ఆర్‌సీపీలో చేరిక



వైఎఆర్‌సీపీలో చేరిన వారితో వైఎస్ కొండారెడ్డి

చక్రాయపేట: మండలంలోని చిలేకాంపల్లె గ్రామం పెద్దూరులో సోమవారం టీడీపీకి చెందిన పలువురు వైఎస్ఆర్‌సీపీలో చేరారు. పెద్దూరుకు చెందిన వెంకటస్వామి,రమణమ్మ,జనార్ధన, దరణి,లక్ష్మీదేవి,శైలజ,వెంకటసుబ్బమ్మ,రాజేష్‌తో పాటు మరికొందరిని మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీటీసీ కిరణ్ కుమార్‌రెడ్డి,రుక్మాంగదరెడ్డి,యోగీశ్వరరెడ్డి,శివారెడ్డి,అమర,ఉత్తయ్య, నాగ రాజు పాల్గొన్నారు.